శ్రీ ఎస్ జైపాల్‌రెడ్డి - అధ్యక్షా, ఇది కొంచెం సీరియస్ ప్రాబ్లం మొత్తం హాస్పటల్స్‌కు క్రొత్త వెహికల్స్ కొనవద్దు అనేది నిమంసమస్య దానిగురించి నేను క్లైమ్ చేయడంలేదు కాని ఉన్నవాటిని ఎటా వాడుకోవాలి? ఉన్నవి పెట్రోల్ వెహికల్స్ రిపేర్స్‌కోసం పంపడానికి సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాయాలంటే ప్రొసీజర్ చాలాకంబర్‌సం డబ్బు ఖర్చు అవుతుంది వెహికల్ బాడీస్ బాగానే ఉన్నాయి వాటికి డీజిల్ ఇంజన్స్ పెట్టే ప్రపోజల్ క్రియేట్ చేస్తారా? రిపేరుకోసం ఉండే ప్రొసీజర్‌ని సింప్లిఫైచేసి డి ఎం ఎస్ కో, మెడికల్ ఆఫీసర్‌కో అధికారం వ్యాలి ప్రతిదానికీ గవర్నమెంటుకి వ్రాయాలంటే ప్రొసీజర్‌లోనే కాలం, డబ్బు హరించుకుని పోతాయి

శ్రీ ఎస్ రామమునిరెడ్డి - అధ్యక్షా, ప్రతిదానికీ పోటు హెడ్‌క్వార్టర్స్‌కి వ్రాయాలి అంటేలేదు కొన్ని రీజనల్ రిపేరు సెంటర్లు కూడా ఉన్నాయి అక్కడే రిపేర్స్ చేయడం కూడా జరుగుతోంది రీప్లేసుమెంటు ఆఫ్ పెట్రోల్ ఇంజన్లు టు డీజిల్ అనేది ప్లాన్‌ప్రకారం దశలవారీగా చేయాలి ఫండ్స్‌నిబట్టి చేయడం జరుగుతుంది ఒక్కొక్క ఇంజన్‌కి దాదాపు 20 నుండి 25 వేలవరకూ ఖర్చవుతుంది

శ్రీ బి సత్యయ్య - అధ్యక్షా, తాలూకా హెడ్‌క్వార్టర్లు హాస్పటల్స్‌లో వాహనాలు సప్లయిచేయడం ఒకటి ప్రయివేటు హెల్త్ సెంటర్లలో ఉండే డాక్టర్లు వాహనాలలో ప్రతి గ్రామం తిరగవలసి ఉంటుంది పెట్రోలుకు సీలింగ్ పెట్టారు ఎప్పుడో పురాతన కాలంలో నిర్ణయించబడినది పెట్రోలు ఎక్కువగా ఉంటే, మొత్తం టూర్ చేయాలంటే కష్టము డీజిలకైనా మార్చాలి లేకపోతే పెట్రోలు అధికం చేస్తే, ఎక్కువగా టూర్‌చేసి, పర్సన్ సర్వేచేసే అవకాశం ఉంటుంది కనుక ఆవిధంగా ఆలోచిస్తారా?

శ్రీ ఎస్ రామమునిరెడ్డి - అధ్యక్షా, ఈ విషయం నిజంగా ఆలోచించవలసినదే సంవత్సరానికి రు 8,000 ఇవ్వడం జరుగుతోంది నక్రమంగా డ్యూటీ చేస్తే ఇది చాలా తక్కువ పరిశీలించడం జరుగుతుంది

శ్రీ డి కె నుమరసింహారెడ్డి (గద్వాల) అధ్యక్షా, పేషెంట్ల ఆరోగ్యం ఎక్కడకు పోయిందో కానీ జీపులు ఆరోగ్యం మంత్రిగారికి గుర్తుకు వచ్చింది ఏ తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పటల్‌లో చూసినా పేషెంటు ఉంటారు, హాస్పటల్ ముందు వాటిని కాళ్ళమీద జీపు నిలబడి ఉంటుంది హెల్త్ డిపార్టుమెంటు వాహనం ఇది అని తెలియడానికే ఉంటుంది చాలాదోస్తులకిది పరిపాటి అయిపోయింది హెల్త్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్‌కి ఒక పర్పస్ ఉంది గోల్స్ అవాయిడ్ చేయాలని వాహనాన్ని ప్రొపర్‌గా వెట్టాలని కానీ అంతా అస్తవ్యస్తంగా తయారయింది ఈ విషయంలో చర్య తీసుకుంటారా? ప్రతి హాస్పటల్‌ముందు రాళ్ళమీద నిలబెట్టిన వాహనాలను రోడ్డుమీదికి తెస్తారా? ఆ రకంగా బడ్జెటు అలాటు చేస్తారా?

శ్రీ ఎన్ రామమునిరెడ్డి - అధ్యక్షా, అవి ఆల్‌మోస్టు కన్‌డెం అయినవి రాళ్ళ మీద పెడుతున్నారంటే, ఎక్కువభాగం వాటి పిరియడ్ అయిన తరువాతే ఆ రకంగా పెట్టడం జరుగుతుంది కన్‌డీషన్ బాగా ఉన్నవాటికి రిపేరుచేయడం త్వరగానే జరుగుతుంది మళ్ళీ అధికారులకు ఈ విషయంలో ఆదేశాలిస్తాను రిపేర్సు త్వరగాచేసి పంపమని చెప్పడం జరుగుతుంది

శ్రీ డి కె సమరసింహారెడ్డి - అధ్యక్షా, రాళ్ళమీద పెట్టినవి కన్‌డెం అయినవని అన్నారు ఆ రేటుకి మాకేమైనా ఇప్పిస్తారా?

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ - అధ్యక్షా, జాతీయ సంపద ఈ రకంగా నాశనం అయిపోతుంటే చూడలేక ఇక్కడ చెప్పుకొనడానికి అస్కారం ఉంది కనుక చెప్పుకోవడం జరుగుతోంది రోగులు ఏ రకంగా కనబడతారో, పాడైన వెహికల్స్ కూడా అదే రకంగా ఉంటాయి కోటానుకోట్ల రూపాయలు ఇన్వాల్వ్ అయి ఉన్నాయి వెహికల్స్ ఎన్నో ఆస్థిపంజరాలుగా పడి ఉన్నాయి ప్రభుత్వానికి లెక్క ఉంటే సమగ్రంగా ఆలోచించి పనికివచ్చే వాటిని బాగుచేయించి, పనికిరాని వాటిని ఆక్షన్ చేయించే ఏర్పాటు చేయాలి ఈ చర్య తీసుకుంటారా లేక ప్రదర్శనకే పెడతారా? మంత్రిగారికి తీవ్రంగా ఆలోచించమని కోరుతున్నాను,

శ్రీ ఎన్ రామమునిరెడ్డి - అధ్యక్షా, నా వద్దగల సమాచారం ప్రకారం 1802 వెహికిల్స్ ఉన్నాయి అందులో 274 కన్‌డెం అయినవి 1522 ఎఫెక్టివ్‌గా పని చేస్తున్నాయి బహుళా ఆ 274 కన్‌డేం అయినవే హాస్పటల్స్ ముందు ఉండిఉంటాయి. తగు చర్య తీసుకోవడం జరుగుతుంది

మిస్టర్ స్పీకర్ - క్వ స్టెం 369 మంత్రిగారి కోరికమేరకు వాయిదా వేయబడింది మెంబరుకు ఇంటిమేటు చేయబడింది.

New water supply scheme for Karimnagar Town

370—

*414-(Y)-*Q* — Sarvasri K Mruhyunjayam (Karimnagar), Indrasena Reddy (Malakpet), C Janga Reddy (Shayampet) —Will the Minister for Law and Municipalities be pleased to state

(a) whether a new water supply scheme for Karimnagar town is under consideration of the Government for the past two years

(b) if so, the reason for the delay regarding such a grave problem pertaining to one lakh people,

(c) the time by which it will be completed?

మునిసిపలు పరిపాలనా శాఖ మంత్రిగారు (శ్రీ వై రామకృష్ణుడు)

(ఎ) 2వ దశ అభివృద్ధి పథకానికి 15-10-1982 న ప్రభుత్వం పరిపాలనా మంజూరు ఇచ్చింది

(బి) 1982-83 సంవత్సరంలో నిధులు స్తంభింప చేయడంవల్ల ఎక్కువని జరపడానికి వీలుకాలేదు

(సి) నిధుల లభ్యతనుబట్టి, 1986 నాటికి పూర్తికాగలదని భావించటం జరుగుతున్నది

శ్రీ కె మృత్యుంజయం - కరీంనగరు మునిసిపాలిటీకి రెండవదశలో ఎక్కువ డబ్బుతో కూడిన ప్రతిపాదనలు వచ్చాయి రెండవ ప్రశ్నకు సమాధానంగా నిధులు స్తంభించడం వలన గత సంవత్సరం చేపట్టలేదు అన్నారు మరి ఈ సంవత్సరం నిధులకు కొరతలేదు కాబట్టి వెంటనే ఈ ప్రభుత్వంవారు ఎందుకు చేపట్టరు ? అభ్యంతరం ఏమిటి ?

శ్రీ వై రామకృష్ణుడు - సెకండ్ స్టేజ్‌కు రు 49,73,000 లకు ఎస్టిమేటు చేయడం జరిగింది మెక్నికల్‌గా, అడ్మినిస్ట్రేటివ్‌గా శాంక్షన్ చేయడం జరిగింది ఈ సంవత్సరం 1984-85కు గానూ బడ్జెటులో రు 12,38,000ల వరకూ ప్రొవైడ్‌చేయడం జరిగింది ఇది కాక రు 10,00,000ల వరకూ ఎల్ ఐ సి లోన్ కూడా ప్రొవైడ్‌చేయడం జరిగింది ఎలవెన్సులపై కూడా సాధ్యమయినంత త్వరలో రిలీజ్‌చేసి వర్క్స్ మొదలుపెట్టడం గురించి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కె మృత్యుంజయం - అక్కడ మంచినీళ్ళులేవు అక్కడ ఇంతకుముందు 20 వేల మందికి మాత్రమే ఈ స్కీము ఏర్పాటు చేయబడింది ఇప్పుడు లక్షకుపైగా జనం ఉన్నారు మంచినీటి సమస్యలను తీర్చటానికిగాను 4, 5 సంవత్సరములనుండి అక్కడ ఆందోళన జరుగుతున్నది మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్సు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికికూడా చెప్పాము 70, 80 వేల మంది నివసించే స్థలంలో మంచినీళ్ళు లేవు ఫేజ్‌వైజ్‌గా రెండులక్షలు, మూడు లక్షలు ఇచ్చిచేస్తే అయ్యే పనికాదు. గత సంవత్సరం ఎందుకు చేయలేదూ అంటే నిధుల కొరత అన్నారు ఈ సంవత్సరం వాటరు సప్లయి ప్రోగ్రామ్ కనుక వెంటనే చేయడానికి అభ్యంతరం ఏమిటి ? రోడ్లు అంటే ఎరువాత అయినా వేసుకోవచ్చు

శ్రీ వై రామకృష్ణుడు 1982-83 సంవత్సరంలో రీప్రిజ్‌వల్ల విడుదల చేయడం జరగలేదు 1983-84 సంవత్సరములో రు 5,00,000లు ఒకసారి రు 10,00,000 లు ఒకసారి ఎల్ ఐ సి లోన్ రిలీజ్ చేయమని వ్రాయడం జరిగింది ఇది కాక డ్రాట్‌కింద రు 7,00,000 లు రిలీజ్‌చేయడం జరిగింది మునిసిపాలిటీ కూడా ఒక లక్ష రూపాయలకు డిపాజిటు చేయడం జరిగింది 1984-85 సంవత్సరంలో బడ్జెటులో రు 12,32,000 వరకూ పెట్టడం జరిగింది అడివిధంగా రు 10,00,000 లు ఎల్ ఐ సి లోన్‌కింద ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇప్పటివరకూ మొత్తం రు 13,00,000 ల వరకూ రిలీజ్ చేయడం జరిగింది. మిగతా ఎమౌంట్సు కూడా రిలీజ్‌చేయడం జరుగుతుంది అక్కడ వాటరు ప్రాబ్లమ్ లేకుండా ఉండటం కోసం ఫస్టు ఫేజ్ ఆల్‌రడీ కంప్లీటు చేయడం జరిగింది

శ్రీ కె మృత్యుంజయం - రెండు లక్షలు, మూడు లక్షలు, 5 లక్షలు గ్రాంట్లు ఇచ్చారా ? మెయిన్‌టెనెన్సు కోసం ఇచ్చారా అనేది కాదు ప్రశ్న ఈ స్కీమ్ చేయడానికి ప్రభుత్వందగ్గర ప్రతిపాదన ఉన్నది. దీనిని చేయడానికి ఎంతసమయం తీసుకుంటారు ! ఖచ్చితమయిన హామీ ఇవ్వగలరా !

శ్రీ వై రామకృష్ణుడు - ఈ స్కీమ్‌ను౦చి ఈ సంవత్సరం రు 12,88,000లు బడ్జెటులో పెట్టడం జరిగింది రు 10 00,000 లు ఎల్ ఐ సి వాటికి లోన్‌క్రింద రిలీజ్ చేయమని వ్రాయడం జరిగింది ఈ ఎమౌంట్సు తొందరలోనే రిలీజ్‌చేసి 1986వ సంవత్సరం నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకున్నది

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ -- ఇది మంచినీటి సమస్య గతంలో అనేక సంద ర్భాలలో కూడా మీ ద్వారా మంత్రిగారికి చెప్పడం జరిగింది ప్రీవియస్ గవర్నమెంటు ఒక జీ ఓ పాస్‌చెసి, ఈ కార్యక్రమం సత్వరమె చేపట్టాలని చేసింది దానిని త్రొక్కి పట్టారు పైగా ఈ ఫ్యాక్ట్స్ అఫ్ ఆన్సర్సు వస్తున్నాయి రు 10,00,000 లు ఖర్చాము ఇంకా అంతా ఖర్చాము అని కాకుండా దాంలో ఒక్క రూపాయి కూడా పోవడంలేదు, డబ్బు ఖర్చు కావడంలెదు పని కావడంలేదు మంచినీళ్ళు రావడంలేదు ఆందోళన ఆలాగె మిగిలింది స్పష్టంగా ఈ కార్యక్రమానికి ఈ డబ్బు రిలీజ్ చేశాము ఈ కార్యక్రమంలో ఈ కంట్రాక్టరుని పిలిచాము ఈ ప్రకారంగా పని జరిగింది అనే మాట రాకపోతే గత గవర్నమెంటు చేసినదానిని, ఈ గవర్నమెంటు త్రొక్కిపట్టింది అనే అపోహలు ఆ ఏల్లా అంతా, పట్టణంలో బాగా వ్యాపించి ఉన్నాయి దానిని విచారించ దానికి ఆన్సరు రావడంలేదు ఈ విషయం నివృత్తి చేయడానికి ప్రయత్నం చేయండి మీరు ఏమి ఎఫర్ట్ పెట్టారు

శ్రీ వై రామకృష్ణుడు - కరీంనగరు పట్టణంలో వాటరు ప్రాబ్లమ్ ఎక్కువగా ఉందనే ఉద్దేశంతో 20 లక్షల రూపాయలతో ఫస్టు స్టేజ్ పూర్తిచేయడం జరిగింది సెకండ్ స్టేజ్ గురించి రు 49,00,000 .

శ్రీ మహ్మద్ రజబ్ ఆలీ – అది మీరు చేసిందికాదు

శ్రీ వై రామకృష్ణుడు - గవర్నమెంటు చేసిందే ఆక్కడినుంచీ రిలీజ్ చేసి ఆగ్‌మెంటు స్కీమ్ క్రి ద మొదలుపెట్టడం జరిగింది సెకండ్‌స్టేజ్ పూర్తి అయినట్లు యితే ఎంతవరకూ సప్లయి చేయగలమో, ఎంత వాపులేషన్‌కు సఫీషియంటు వాటరు సప్లయి చేయగలమో అంతవరకూ చేయాలనే ఉద్దేశంతో సెకండ్ స్టేజ్‌కు ఈ బడ్జెటులో గ్రాంట్లు రిలీజ్‌చేయడానికి ఎలోకేషన్ పెట్టడం జరిగింది గ్రాంట్లు త్వరలోనే రిలీజ్ చేయడం జరుగుతుంది సెకండ్‌స్టేజ్ వర్కుకూడా త్వరలోనే మొదలు పెట్టడం జరుగుతుంది

శ్రీ పి రామచంద్రారెడ్డి - తెలంగాణా రీజనల్ కమిటీ ఫండ్స్ నుండీ తెలంగా ణాలో అప్పుడు ఉన్న 60 మునిసిపాలిటీలకు వాటరు సప్లయి స్కీమ్ చేసాము అప్పుడు ఉన్న జనాభాను బట్టి చేయడం జరిగింది దీనిని ఒక కాంప్రహెన్సివ్ స్కీమ్‌గా చేసారు పాపులేషన్ కొన్ని చోట్ల చాలా పెరిగింది పెరిగిన చోట్ల కాంప్రహెన్సివ్ స్కీమ్ చేసి చేయండి పిసుమీల్‌గా ఇచ్చేదానిలో దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది ఈ ప్రభు త్వంగాని, గత ప్రభుత్వంకాని పిసుమీల్‌గా ఇచ్చినందువల్ల, బోరువెల్స్ వేయడం పైప్ లెంగ్త్ పెంచడం మాత్రమే జరిగింది స్టోరేజ్ కెపాసిటీపైన డబ్బు ఖర్చు పెట్టకుండా దుర్వినియోగం చేయడానికి అవకాశం ఉంది ఈ 60 టౌన్ మునిసిపాలిటీలకు టి ఆర్ సి ఫండ్స్‌తో వాపులేషన్ పెరిగినచోట కూడా కాంప్రహెన్సివ్ స్కీమ్‌పెట్టి ఫేజ్‌గా చేయండి అటువంటిది చేస్తారా ?

శ్రీ వై రామకృష్ణుడు - కరీంనగరు జిల్లాలని కాకుండా ఇంచుమించు చాలా దోట్లి కాంప్రహెన్సివ్ స్కీమ్ చేయడం జరిగింది కాంప్రహెన్సివ్ విషయంలో గౌరవ సభ్యుల ఇచ్చిన సలహాలను కూడా దృష్టిలో పెటుకుని మంచినీటి సమస్యను నివారించ ప్రయత్నం చేస్తాము

శ్రీ వి మోహన్‌రెడ్డి - కరీంనగరు మునిసిపాలిటీ నిమిత్తం గురించి వాటరు ట్యాంక్ను నిమిత్తం, మునిసిపల్ ఎలక్షన్లు గురించిగానీ, లేక మేము ఎం ఎం ఏ లగా ఎచ్చిన్నప్పటినుంచీ గాని వాటరు సప్లయి కావాలని కోరడం జరుగుతోంది కరీంనగరుతో ఇంతకు ముందు కన్నా పాపులేషన్ ఎంత ఎక్కువగా పెరిగిందో అందరికీ తెలిసిన విషయమే బడ్జెటు ఇస్తున్నాము అన్నారు బడ్జెటు ఇచ్చేవరకూ వాటరు ట్యాంక్లు వచ్చే వరకూ, ప్రజలు నీళ్ళకు ఇబ్బందులు పడతారు కాబట్టి రీ-పరరీగా బోరువెల్ వేసే యోచన ఉన్నదా

శ్రీ వై రామకృష్ణుడు - ఈ స్కీమ్లో ఆల్రెడీ కూడా కాంప్రహెన్సివ్ స్కీమ్స్ కొంత డైము తీసుకుంటుంది సమ్మర్‌లో వాటరు ప్రాబ్లమ్ వస్తుందనే ఉద్దేశంతో మునిసిపాలిటీలకు ముందుగానే డైరెక్షన్లు ఇవ్వడం జరిగింది ఎక్కడయితే బోరువెల్స్ లేవో అక్కడ కొత్త ట్యాంక్లు కాని ఏదీద్వారా నీరు సప్లయి చేయమని చెప్పడం జరిగింది అప్పుకుండా కరీంనగరు పట్టణంలో కూడా మరలా ఇన్స్పెక్షన్స్ ఇవ్వడం జరుగుతుంది

ANNOUNCEMENT

Re- Arrest of Sri G Gurunadha Reddy, M L A

Mr Speaker – I am to announce to the House that Sri G Gurunadha Reddy, M,L A wa arrested at 7-40 A M , on 26-4 1984 in Old M L A querte s Hyderabad

శ్రీ డి కె సమరసింహారెడ్డి - చంచల్‌గూడ జైలులో ఖైదీలు సంబంధించిన విషయం గురించి అడ్జర్న్ రూల్ 68 క్రింద నోటీసు ఇచ్చాము in the form of an Adjournment Motion

Mr Speker –That is not admissable

Sri D K Samara Simha Reddy – Sir, before giving your decision on the issue please give us an opportunity to make a submission

Mr Speaker –Unless it is admitted, how can I give an opportunity ? I admitted it under Rule 329 and posted it for to-morrow because any matter where a M L A , is arrested

Sri D K Samara Simha Reddy – Sir, according to the Rules as well as the Hand Book for the Legislators, as well as the Practice of Parliamentary Procedure by Kaul & Shakdhar, it must satisfy

three requirements It definetly satisfied all the three requirements Firstly, it must be a definite one– and it is a definite one Secondly, it must be an urgent one– and it is an urgent one Thirdly, it must be of public importance– it difinitely has public importance Kindly bear with us and if it does not satisfy all these requirements for an Adjournment Mo ion, you can difinitely put it under Rule 329

Mr Speaker – It is an arrest made under the normal course of Law and it is not a subject matter of urgent nature

Sri D K Samara Simha Reddy – Sir, we are not confining ourselves to the question and whether the arrest is under normal process of Law or not – is a defferent matter What has preceded behind it and what is the past history behird it? It is not a question of a single Legislator and what will be the fate of all these Legislators to-morrow? I am not trying to put it on the question of any party plane I would like to put it above the party plane I would like to put it above the party plane I would like to deal it in a higher pedestal

Mr Speaker – That you can submit to morrow when the matter is taken up

Sri D K Samara Simha Reddy – Sir, if I am given an oppertunity, I will be able to convince you, because it is an Adjournment Motion

Mr Speaker – It will be coming to morrow You can reffer it to-morrow under 329

శ్రీ డి కె సమరసింహారెడ్డి - ఒక విషయం తమరు దయతో వినండి ఇప్పుడు ఒక సభ్యుడిని ఈ విధంగా అవమానంచేసి, హ్యూమలియేటు చేసి, తమ కస్టడీలో వున్న లెజిస్లేటరు క్వార్టర్సు నుంచి తమ అనుమతి లేకుండా అధికారులు తీసుకొని పోవడం, అరెస్టుచేయడం జరిగింది ఈ రోజువరకు రిలీజ్ చేసిన ఇంటిమేషన్ తమకు వచ్చిందా! ఇంకవరకు రాలేదు, ఈ విధంగా జరుగుతూ వుంటే రాష్ట్రంలో ఏమి జరుగుతూ వుంది పరిస్థితి ఏవిటి శాసనసభ్యుల గతిఏమిటి, ఒక్క శాసనసభ్యుడి సమస్యగాదు మొత్తం అందరు శాసన సభ్యులకు సంబంధించిన విషయం ఈ రోజు గురునాధరెడ్డి కావచ్చు, రేపు మోహనరెడ్డి కావచ్చు, లేకపోతే మహేంద్రనాథ్ కావచ్చు, ఎవ్వరైనా కావచ్చు

మిష్టరు స్పీకరు ,- సమరసింహారెడ్డిగారు ఇది అంత ముఖ్యమైనది కాదు

శ్రీ డి కె సమరసింహారెడ్డి - ఇది చాలా ముఖ్యమైనది ఎందుకు చెప్పుతున్నానంటే సిచ్యుయేషన్ ఎక్కడికి పోయిందంటే శాసనసభలో కానీ, బైటకానీ శాసన సభ్యులు ఎలాంటి రాగద్వేషాలకు లోనుకాకుండా, ఇంపార్షల్‌గా అధికారులను క్రిటిసైజ్ చేయడం నేరమా, ఒకవేళ శాసన సభలో జరుగుతున్న అవకతవకలు . ..

Mr Speaker – Let us not go in to the merits of the case The prima facie case is that – a part cular Member was arrested under the normal Law of the land That cannot be the subject matter for an Adjournment Motion That is way I have taken it as 329 and will be taken up to-morrow

Sri D K Samarasimha Reddy –I am quite aware of the facts and I am not going into the merits of the question I am going into the point which has preceded behind what all happened and that is more relative That it self would give us enough material to treat it as an urgent one to treat as an Adjournment Motion
నేను అందుకొనే తమతో అంతా మనవి చేస్తున్నాను అధ్యక్షా,
Otherwise I would not have pressed it for an Adjournment Motion

Mr Speaker –Any way, I am not convinced Let us take it to-morrow I shall send the notice to the concerned minister also to come with the reply to-morrow We will take up to morrow It has happend one week or ten days back and there is no such urgency

శ్రీ డి కె సమరసింహారెడ్డి - సార్ ఒక మనతో వున్న మన తోటి సభ్యుడికి జరిగిన అవమానాన్ని మనం డిసకస్ చేసుకోలేమంటే ఈ రోజు

మిస్టర్ స్పీకరు - అందుకు That is why I have admitted under Rule 329

Sri D K Samarasimha Reddy –Are you keeping it to morrow Sir ?

Mr Speaker –Yes

శ్రీ జి గురునాధరెడ్డి (కొడంగల్) - సార్, సార్

మిస్టరు స్పీకర్ రేపు చెప్పండి

శ్రీ జి గురునాధరెడ్డి - నేను ఒప్పుకున్నాను సారు, రేపు అన్నారు ఈ రోజు పరిస్థితి నిన్న పేపరు స్టేటుమెంటు యిచ్చాను దానికి మా కలెక్టరుగారు చాలా ప్రిజిడీస్ అయినారు ఆయన ఏమన్నారంటే ఆ బంక్ సీల్స్ వేసినారు బంకు వాదిని ప్రేక్ చేసి మరొక కేసు వేయమనిచెప్పి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నారుట మరి దీని విషయంలో కెర్ తీసుకోవలసిన బాధ్యత తమపైన వుంటుంది

మిస్టరు స్పీకరు - నో, నో

Business of the House

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాత నగరు) - అధ్యక్షా, సభ్యులు మక్కువం కొన్ని మరించిపోతున్నాయి ఆ విషయం తమ నోటీసుకు తీసుకురావడానికి ఒప్పుకు ఒకటి మనవిచేస్తున్నాను మొన్న 27 వ తారీఖునాడు ఖమ్మం జిల్లాకు ముఖ్యమంత్రిగారు వచ్చారు చాలా సంతోషం

మిష్టరు స్పీకరు - నోటీసు యిచ్చారా

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ - ఇచ్చానండీ పంపించానండీ వచ్చారు చాలా మంతోషమండీ వారు రావడం కూడా మంచిదే ఆలాంటి కార్యక్రమాలు చేయవలసిందే వారి ఆక్కడ జరిగిన కార్యక్రమాలలో స్థానిక ఎం ఎల్ ఏ లను పరపోర్టుగా కలెక్టరుగారు అవాయిడ్ చేస్తే దానిని రెకిపై చేయడానికి ఎవ్వరు ప్రయత్నించలేదు వేలాదిమంది ప్రజలు హాజరు ఆయ్యే చోటు ఆక్కడ రెండు ప్రొగాములు వుంటే ఆ గాములో ఎం ఎల్ సి , ఎం ఎక్ ఏ వునారు వున్నప్పుడు వాళ్ళందరికి చెరి ఒక కార్యక్రమం పురమాయించి చేయడం ఎంతో నీతిగా వుండేది ప్రజాస్వామ్య మిలవలను కాపాడినట్లు వుండేది దాని బదులు తమ పార్టీ అభ్యర్థి అయిన ఎం ఎల్ సి ఆధ్వర్యాన కార్యక్రమం జరిపించి, అసలు ఎం ఎల్ ఏ ఎక్కడ వున్నారనే విషయాన్ని మరచి అసలు ఎవ్వరు చేయలేని పొరపాటు చేస్తున్నారు

మిష్టరు స్పీకరు - నోటీసు యిచ్చారుగదా! ఐ విల్ ఎగ్జామిన్ ఇట్

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ - అట్టాకాకా ఈ రకంగా నడవడం ఏమాత్రం క్షమించరానిది కార్యక్రమాలు కావు

మిష్టరు స్పీకరు :- ఐ విల్ ఏగ్జామిన్, చేస్తానండీ

శ్రీ వి మోహన్‌రెడ్డి :- పబ్లిక్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తేవడం చాలా కష్టంగా వున్నది ఇప్పుడు వడ్లు కొనుగోలు, ఆప్పులు కట్టుకోవడం అన్నివిషయాలు .

మిష్టరు స్పీకరు - నోటీసు యివ్వండి

శ్రీ వి మోహన్‌రెడ్డి - నోటీసు ఎందుకంటి తమరికి తెలుసుగదా కావాలనుకుంటే మామిఇచ్చి, దాంమీద చర్చించినట్లు చేస్తే సరిపోతుంది గదా ఆసలు కొనుగోలు లేదు గోదాములు లేవు చేసేవాళ్ళు లేరు కన్‌జ్యూమర్స్ బాధపడుతూ వుంటే కనీసం దానికి కూడా నోటీసు కావాలంటే ఎలా

మిష్టరు స్పీకరు - నోటీసు యివ్వండి

శ్రీ ఎం వెంకయ్యనాయుడు - ఈ సభా సమక్షంలో పెట్టడానికి తమరు అనుమతి యిస్తున్నారు మంత్రిగారికి

మిష్టరు స్పీకరు - ఏమిటి

శ్రీ ఎం వెంకయ్యనాయుడు - మొదటిది పంచాయతిరాజ్ మంత్రిగారు పెట్టవలసి వుండెను

మిష్టరు స్పీకరు - భాస్కరరావుగారు ఇక్కడ వ్రాసివుంది వారి తరపున మీరు చేస్తున్నారు

శ్రీ ఎం వెంకయ్యనాయుడు :- సభాసమక్షంలో పెట్టవలసిందని మాకు ఎందుకు వేరే పెట్టారు పోయిన నెల 18 వ తారీఖుది తీసుకువచ్చి ఈవాళ పెట్టారు 18 వ తారీఖున సభాసమక్షంలో పెట్టవలసిన ఆజెండా ఇక్కడ సర్కులేటు చేశారు

మిష్టరు స్పీకరు ,- సెకండ్ మే 1984 చూడండి

శ్రీ ఎం వెంకయ్యనాయుడు - సరేసారు 18 వ తారీఖుది ఇక్కడ ఎందుకు పెడతారు ?

మిష్టరు స్పీకరు ,- ఆరోజు ఆది వుండిపోయి వుంటుంది అక్కడ

శ్రీ ఎం వెంకయ్యనాయుడు , వుండిపోవడం ఎమిటిసారు ఇప్పుడే పెట్టినవి దే వరు క్లీన్ తరువాత ఈనాళ సభాసమక్షంలో పెడతారు అని చెప్పిన ఏ చట్టాల ప్రతులు కానీ, జి ఓ లు కాని ఇక్కడలేవు ఈ ఒడ్డినెన్స్ అయిన క్వచ్చన్‌లే మరల వస్తూ వున్నాయి కరీంనగరు పట్టణానికి నూతన నిటి సరఫరా పధకం అందుకు హౌస్‌లో మాట్లాడాము అయినా సమగ్ర పరిష్కారం కాలేదు సభ్యులకు ఆందోళన వుంటుంది ఇలా అయితే ఏమి అయిపోతుంది

Mr Speaker –I will check up in the office Some confusion is there in avoiding overlapping

శ్రీ ఎం వెంకయ్యనాయుడు - అది జరగకుండా చూడండి సభాసమక్షంలో పెట్టింది కూడా ప్రెష్‌గా లేదు

మిష్టరు స్పీకరు ఏమిటి పెట్టలేదా

శ్రీ ఎం వెంకయ్యనాయుడు ,- లేదు సారు, కాగితం

శ్రీ ఎన్ రాఘవరెడ్డి , పంచాయతి రాజ్ మంత్రిగారు పెట్టిన జి ఓ ఇక్కడ లేదు పురపాలక సంఘాల మంత్రిగారు పెట్టినది కూడా లేదు ఏ ఒక్కటీ లేదు ఎక్కడ పోతున్నవో, పోతున్నవి

మిష్టరు స్పీకరు - ఏమిటండి, ఆల్ రైటు.

శ్రీ ఎం వెంకయ్యనాయుడు ,- అజెండా పేపర్లలేవు అజెండాలో చెప్పినవిధంగా సభ్యులకు అందజేయలేదు మూడవది విద్యామంత్రిగారు చదువుతూ దీని సమాధానం సభాసమక్షంలో పెట్టడం జరిగిందన్నారు ఆదీలేదు ఆ విధంగా రిప్లయి ఎందుకు ప్రాసుకువచ్చారో నాకు అర్థం కావడం లేదు

మిష్టరు స్పీకరు ,- పేపర్లలేవా మీదగ్గర

శ్రీ ఎం వెంకయ్యనాయుడు ,- లేవండి. వుంటే ఎందుకు అడుగుతాము.

మిష్టరు స్పీకరు ,- వున్నాయండీ

శ్రీ ఎం వెంకయ్యనాయుడు ,- బిల్స్‌సారు అవి ఆర్డినెన్స్ లేదండి.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి ,- అధ్యక్షా, మీరుమాడండి పంచాయతి రాజ్‌శాఖా మంత్రిగారు .

మిష్టరు స్పీకరు - పంచాయతి రాజ్ అజెండాలో లేదు మీరేదో పాతకాగితాలు పట్టుకుంటారు. ఏమిటండి

Papers Laid on the Table

Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Ordinance, 1984

Minister for Revenue (Sri P Mahendranath) – Sir, on behalf of Sri N Bhaskara Rao, Minister for Finance, I beg to lay on the Table of the House, a copy in each of the following Ordinences as required under sub-clause (a) of clause (2) of article 213 of the Consti tution of India

(1) The Andhra Pradesh Entertainments Tax (Second Amend ment) Ordinanee, 1984 (Andhra Pradesh Ordinance No 14 of 1984)

(2) The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Second) Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No 16 of 1984

The Andhra Pradesh Districts (Formation) Third Amendment Ordinance, 1984 (Ordinance No 12 of 1984)

The Minister for Revenue (Sri P Mahendranath) – Sir, I beg to lay on the Table a copy in each of the following Ordinances as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India

(1) The Andhra Pradesh Districts (Formation) Third Amend-ment Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No 12 of 1984)

(2) The Andhra Pradesh Abolition of Posts of Part-time Village Officers Third Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No 13 of 1984)

The Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Ordinance, 1984 (Ordi-nance No 15 of 1984)

Sri P Mahendranath – Sir, with your permission, on behalf of the Minister for Khadi and Village Industries and Information and Public Relations and Legislative Affairs, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Second Amendment) Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No 15 of 1984) as required under sub-clause (a) of clause (2) of article 213 of the Constitution of India

Mr Speaker – Papers laid

శ్రీ ఎన్ జైపాల్ రెడ్డి,- ఆర్డినెన్సులను చాల ఆరుదుగా వాడుకోవాలని మన మందరం ఎన్నోసార్లు ఆంగీకరించాము తరువాత వారు యిప్పుడు ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ ప్రతులన్నీ రీయిస్యూ అయిన ఆర్డినెన్సులు కాబట్టి it is a double offence and double crime

రీయిస్యూ ఎందుకు చేశారంటే లెజిస్లేటివ్ కౌన్సిల్ కోఆపరేటు చేయడము లేదు కనుక చేశామని వారు చెప్పవచ్చు అట్లా చేయవచ్చునా చేయకూడదా అనేది సుప్రీం కోర్టులో పెండింగ్‌లో వుంది Whe her the re-issue is legally consistent with the provisions of the Constitution But the re-issue should also be rarely exercised even if it were to be legally valid

హరిరాము జోగయ్యగారి పేరు పెట్టారు రీయిస్యూ చేశారు ఏమిటంటే ఏదో మైనింగ్ ఆఫీసును ఎం ఎల్ ఏ హోల్డ్ చేయవచ్చుననే దానిలో వున్న డిసక్వాలిఫికేషన్‌ను రిమూవ్‌చేస్తారా దానికి ఆర్డినెన్స్ యివ్వవలసిన అవసరం అంతకంటె లేదు ఏ విధానానికి సంబంధించింది పాస్టుడైము విలేజి ఆఫీసర్ల విషయంలో విధాన నిర్ణయానికి సంబంధించిన విషయం కనుక ఈ విధాన నిర్ణయం తీసుకున్నాము దానికి అనుగుణముగా చర్య తీసుకొంటున్నామని కాబట్టి రీయిస్యూ చేయడములో తప్పు లేదని చెబితే అర్థము వుంది ఇలాంటి చిన్న విషయాలలో రీయిస్యూ చేసే దుష్టవిధానానికి ఎందుకు పాల్పడుతున్నారో మంత్రిగారు సమాధానము చెప్పాలి

శ్రీ ఎం వెంకయ్యనాయుడు - అధ్యక్షా, దీనికి సంబంధిత మంత్రిగారు మీనుంచి అనుమతి తీసుకొన్న పుడు ఏమి జయింది ? ఏ కారణమువల్ల వారు సభకు రాలేకపోతున్నారనేది సభకు తెలియచేయాలి

మిష్టర్ స్పీకర్ - కౌన్సిల్‌లో వున్నారు

శ్రీ ఎం వెంకయ్యనాయుడు - కౌన్సిల్‌లో వుండవచ్చు కౌన్సిల్ కూడ చాల ముఖ్యమైనదే కౌన్సిల్‌కు వెళ్లవద్దని చెప్పడానికి వీలులేదు సభ్యుల అనుమానాలకు సమాధానము చెప్పడానికి సంబంధిత మంత్రిగారు యిక్కడ వుండాలి రెవిన్యూమంత్రిగారు ఆర్డినెన్సు టైము అయిపోతోంది కాబట్టి రియిస్యూ చేశామని సమాధానం చెబుతున్నారు He is not the Minister in-charge of the portfolio If the concerned Minister was present, probably he would have been in a position to explain better If the Minister is absent, the reasons for the absence must be known to the Members from the Chair We cannot ask the Minister But, we can ask the Chair Therefore, to facilitate proper functioning of the House, it is advisable that the Speaker informs the House before taking up the particular issue saying that so and so has gone to such and such place and I am permitting Otherwise, the Ministers are taking it for granted Again, Sir, the other Bills are there The concerned Ministers are absent I can understand some other Minister moving a motion for introducing a Bill but not for consideration How can we consider when the concerned Minister is not present ?

Mr Speaker – That is why I am passing over and taking No 3

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – ఆర్డినెన్సుల విషయం ఏమిటో నాకర్థము కావడంలేదు

మిష్టర్ స్పీకర్ - అన్నీ పాతవే

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :- ఎ పి డిస్ట్రిక్ట్ పొర్మేషన్ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించారు అది అమలుకు వచ్చింది ఏమీలేదని యింతకుముందు చెప్పారు సెలక్ట కమిటీ చర్చించిన తరువాత యిస్యూ చేయవచ్చు ఎక్షణమే చేసేది ఏమీ లేనపుడు ఆదరాబాదరాగా ఆర్డినెన్సును రీయిస్యూ ఎందుకు చేయవలసి వచ్చింది ? ప్రభుత్వం ఏదో తొందరపడి కలెక్టర్స్‌నుంచి రిపోర్టులను తెప్పించుకొని ఆదరాబాదిరాగా మండల్స్ విషయంలో ప్రకటించుకోవాలను కుంటున్నట్లు వున్నారు బిల్లు సెలక్ట కమిటీనుంచి రాక ముందే ప్రకటించుకోవాలనే ప్రయత్నం చేస్తున్నట్లుగా కన్పిస్తున్నది దానికి తీవ్ర అభ్యంతరాన్ని చెబుతున్నాం దీనివల్ల ఏమి అమలు జరుగలేదు విలేజి ఆఫీసర్స్ గురించి కొంత అమలు జరిగింది కాబట్టి రీయిస్యూ చేశామంటే ఆర్థము చేసుకోవచ్చు ఇదివరకు కాంపన్సేషన్ యిచ్చారు 3 మాసాలకితము యివ్వాలని సుప్రీంకోర్టు చెప్పింది డిస్ట్రిక్ట పొర్మేషన్ బిల్లుకు సంబంధించి మరల ఆర్డినెన్సును యిస్యూ చేయడానికి ఏమి అవసరము వచ్చినదో మంత్రిగారు స్పష్టపరచాలి సుప్రీమ్‌కోర్టు తీర్పు ఫలితముగా పి ఓ లకు ఎంత పేమెంట్ చేయవలసి వస్తుంది సుప్రీమ్‌కోర్టుముందు ప్రభుత్వం అపీయర్ అయినదా ? ఏమి జరిగింది ?

శ్రీ పి మహేంద్రనాథ్ – లీగల్ నెసిసిటీ వల్ల ఇదివరకు యిస్యూ చేసిన ఆర్డినెన్స్ ఆయుఃప్రమాణము అయిపోతోంది కాబట్టి పొడిగించవలసిన అవసరం ఏర్పడింది

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :- అమలులోకి రాలేదు ఆయుఃప్రమాణం పోతే ఏమి వుంటే ఏమి ?

శ్రీ పి మహేంద్రనాథ్ - ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది ప్రతిపాదించినపుడు దానిని పూర్తిచేయడానికి లీగల్ నెసిసిటీ వుంది కాబట్టి దానిని పూర్తిచేయవలసిన అవసరం వుంది కనుక రీయిస్యూ చేయవలసిన అవసరం వచ్చింది, అంతకంటె వేరే కారణం ఏమీలేదు

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు - మంత్రిగారు సీనియర్ మంత్రి ఆర్డినెన్స్‌ను ఎందుకు తెచ్చారు ఏమి ఎమర్జన్సీ వచ్చింది అంటే ఆరోజున సంతృప్తికరమైన సమాధానం వారు గానీ, ప్రభుత్వం తరపున కాని చెప్పలేదు మండల్స్‌ని ఏర్పాటు చేద్దామనుకొంటున్నాము ఈ సభ సమావేశములో లేదు కాబట్టి ఆర్డినెన్సును యిస్యూ చేశామని అన్నారు తరువాత సభలో చర్చకు వచ్చింది తరువాత ఆ బిల్లును సెలక్ట కమిటీకి రిఫర్ చేశారు ప్రజాభిప్రాయం తెలుసుకొని, దానికి సెలక్ట కమిటీకి రిఫర్ చేసినపుడు దానికనుగుణంగా చెక్‌అప్ చేయడానికి అంగీకరించినట్లేకదా ప్రజాభిప్రాయం తెలుసుకోవాలనుకొంటారా యింకొక ప్రక్క లీగల్ నెసిసిటీ ఏర్పడింది కాబట్టి రీయిస్యూ చేశామంటున్నారు ఇప్పుడు రీయిస్యూ చేయకపోతే ఏమి లీగల్ కిఫికల్టీ వచ్చింది ? ఒక వేళ మండల్స్ విషయంలో ఆర్డినెన్సు లేదు అనుకొందామ్, for the time being it is not in force because it will lapse

లాస్ అయిపోతే ఏమి అవుతుంది ? ఏమీకాదు

Because the matter is already seized by the Select Committee of the Legislature and the Select Committee is going to think over and submit its report to the Legislature

బిల్లు సెలక్టు కమిటీముందు వుండగానే రెవెన్యూ మండలాల పార్మేషన్‌ని పూర్తి చేసి వారనుకొన్న విధంగా కొనసాగించాలనే ఉద్దేశ్యము వుంటేతప్ప ఇంత తొందర పాటుతో చేయవలసిన అవసరంలేదు ఇది ఎంచిదికాదు పాత్ రీడింగ్ కాన్‌సీక్వెన్స్ సెన్ వున్నవి శాసనసభ్యుల సలహాలను తీసుకొంటామని సభలో చెప్పారు.

once the Revenue mandals are created, they will automatically become headquarters of the Taluks and to-morrow, no Legislator will have any say in the matter —even in the future also At that time also, the Members from both sides urged the Minister to have the matter reconsidered and allow the Legislators to represent to the Minister before Government makes up its mind

ఆ పని చేయలేదు శాసనసభ్యుల సలహా తీసుకోలేదు. నాకు తెలిసినంతవరకూ 10 00 a m
కలెక్టర్లనుండి రిపోర్టులు వచ్చాయి తొందరిలోనే మండలకు సంబంధించిన ప్రకటన రాబోతున్నది ఆర్డినెన్స్ తీసుకురావడం ప్రజాస్వామిక సూత్రాలకు వ్యతిరేకం మీరు చెప్పేమాటలకు, చేసే చేతలకు పొంతనలేదు కనీసం మంత్రిగారిని సెలక్టు కమిటి రివ్యూచేసే వరకూ మండలులు ఏర్పాటు చేయము అనే హామీ ఇవ్వాలని కోరుతున్నాను మంత్రిగారు ఆలాంటి హామీ ఇవ్వకపోతే ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించవలసి వుంటుంది

శ్రీ పి మహేంద్రనాథ్ - ఈ విషయంలో ప్రభుత్వానికి ఎలాటి దురుద్దేశ్యము లేదు ఆర్డినెన్స్‌ను రిప్లేస్ చేయటానికి బిల్లు తీసుకువచ్చాము ఆర్డినెన్సు ఆయువు పరిమాణం పూర్తి ఆయినప్పుడు తిరిగి దానిని పునరుజ్జీవనం కలుగచేయవలసి వుంది అందుకే ఇష్యూ చేయవలసివచ్చింది ఇంతకుముందు గౌరవ సభ్యులకు హామీ ఇస్తే దానికి వెనక్కు పోయేదిలేదు

శ్రీ మహమద్ రజాబ్ అలి - వెంకయ్యనాయుడుగారు, రాఘవరెడ్డిగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను మండలులకు రూపకల్పన చేశారు ఆచరణలో పెట్టటానికి త్వరితగతిన పాస్ చేయించటానికి ఉద్దేశించిన వ్యవహారం ఇది మీకు మీరు ప్రాసుకున్నారు, రూపకల్పన చేశారు, ప్రజాభిప్రాయం తెలుసుకుందామన్న అభిప్రాయం మీకులేదు అది సరైనదికాదు ఇప్పటికైనా మించిపోలేదు దీనిపై ప్రజాభిప్రాయం తీసుకోవాలి

శ్రీ పి మహేంద్రనాథ్ - ఇదివరలో సభ్యులకు హామీ ఇచ్చివుంటే ఆ హామీని తిరిగి తీసుకోవడంలేదు ప్రిలిమినరి నోటిఫికేషన్ ముందు కూడా గౌరవసభ్యుల అభిప్రాయం తెలుసుకోవటానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు గౌరవసభ్యులు తమ అభిప్రాయాలు ఇవ్వవచ్చు ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - సెలక్టు కమిటిముందు బిల్లు వున్నప్పుడు వారి అభిప్రాయం తెలుసుకోకుండా ఇంత తొందర ఎందుకు? ఈలోపు వచ్చే నష్టం ఏమిటి? ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా మండలాలు ఏర్పాటుచేస్తే తరువాత చాలా సమస్యలు ఉత్పన్నం అవుతాయి ఇప్పటికైనా ప్రజా పతినిధులను సంప్రదించండి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మండలాలు ప్రకటించడం అవసరం కనుక ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి

శ్రీ పి మహేంద్రనాథ్ - గౌరవసభ్యులు అభిప్రాయాలు ఇస్తే ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది

Sri M Venkaiah naidu – Sir, the matter has been discussed already in the House -

శ్రీ పి మహేంద్రనాథ్ - గౌరవసభ్యులు ఇచ్చిన రిప్రజెంటేషన్స్ పరిశీలిస్తాము

శ్రీ ఎం వెంకయ్యనాయుడు – యు ఆర్ ది కస్టోడియన్ గెజిటు పబ్లికేషన్ అయిన తరువాత మండలి హెడ్‌క్వార్టర్స్ ఫలానచోట కాకుండా ఫలానాచోట పెట్టండి అని శాసనసభ్యులు మార్పు సూచిస్తే దానివల్ల తన నియోజకవర్గంలో వచ్చే రివర్కషన్స్ ఎలా వుంటాయో ఆలోచించండి పార్టీలతో నిమిత్తం లేకుండా మండలాలు ఏర్పాటు కాక ముందే అందరి సలహాలు తీసుకోవాలని మా డిమాండు

మిష్టర్ స్పీకర్ సెలక్టు కమిటినుండి బిల్లువచ్చిన తరువాత చర్చించవచ్చు

శ్రీ ఎం వెంకయ్యనాయుడు – సెలక్టు కమిటి రిపోర్టు వచ్చేలోపు మండలాలు ఏర్పాటు కావని హామీ ఇవ్వగలరా?

I am asserting that the mandals are going to be created immediately after the meeting are over New mandals would be announced and then only the Select Committee's recommendations would come

ఆది కాదని మంత్రిగారిని ఖండించమనండి మేము ఆవిధంగా చేయబోవడంలేదు, సెలక్టుకమిటి రిపోర్టు వచ్చేవరకూ ఆగుతాము అని మంత్రిగారిని చెప్పమనండి మేము ఊరుకుంటాము

శ్రీ ఎస్ జైపాల్ రెడ్డి – నేను ఒరిజనల్‌గా లేవదీసిన పాయింట్ ఈ ఆర్డినెన్స్‌ను ఉపయోగించుకోవాలి రియిన్యూ చేయకూడదు ఒక ఎమ్ ఎల్ ఏ ను ఒక పోస్టులో వుంచడానికి రియిన్యూ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య The Select Committee is seized of the Mandal issue ఆర్డినెన్స్ రియిన్యూ చేస్తున్నారంటే

it is only to circumnent what the Select Committee may do ఆవునా? కాదా?

When a Select Committee is seized of it, how can you,

issue an ordinance? That is the fundamental point, Even when the Select Committee is seized of the part cular issue there is a provision for promulgation of Ordinance I am not disputing the legal validity I am only going into the merits and manner in which the ordinances are promulgated

సభ్యుల యొక్క అలోచనలు దృష్టిలో పెట్టుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు ఒకసారి మీరు ఎనౌన్స్ చేసిన తరువాత

శ్రీ పి మహేందరనాథ్ - ఎనౌన్స్ చేయకముందే గౌరవసభ్యులు చెప్పిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుంటామని చెబుతున్నాను

Sri S Jaipal Reddy – They have already obtained the recommendation from the Collector? What the Collectors have recommended, we are not aware of We were never taken into confidence

కలెక్టర్స్ రికమెండ్ చేస్తే మీరు గెజిట్ద్వారా నోటిపై చేయబోతున్నారు ఆతరువాత మా సలహా తీసుకొంటే మేము ఫలానాగ్రామం ఆక్కరలేదు. ఫలానా గ్రామంకు వుండాలి అని చెబితె ప్రజాప్రతినిధులుగా మాకు చాలా యిబ్బందులు వస్తాయి కనుక మీరు నోటిఫికేషన్ ఇవ్వకముందే మా సలహాలు తీసుకోవాలి? మీరు నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత.

After you confront the Legislators with accomplished fact, with a fait accompli, there is no point in consultation We will be embarassed even if we are consulted

Sri M Venkaiah Naidu – Let the Minister communicate what the Collectors have recommended Let the Government hear our reaction and finally publish it in gazette

Sri D Narayanaswamy (Anantapur) – It is very strange that the leaders of the Opposition should speak of democratic values When this Assembly has passed a resolution abolishing the Legislative Council, it is in the value of democracy that it stands abolished It is only a formality that the Parliament should have agreed for the resolution to the effect that the Council should cease to exist. Inspite of this if the Council were to refer to the Select Committee on that ground the Government cannot be expected to stop further action in the matter There is no democratic value in the demand made by the learned members of the opposition. This Assembly represents the people's desire. The Council should be abolished, but it has not been done Still the leaders say the Select Committee is there It is only existing dejure In the people's desire it stands abolished Therefore I wish that the Government should take further action in the matter There is no value in the demand made by the learned members of the Opposition.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - అధ్యక్షా, మేము అనిన విధంగా వారు యింటర్ ప్రిట్ చేస్తున్నారు ఈ ఆర్డినెన్సు అమలులోకి రాలేదు రద్దు అయింది బిల్లుఏమో సెలక్టు కమిటిముందు వుంది, అన్ని ఆలోచించి చేసుకోండి అంటే ఆర్డినెన్సు రీయిస్యూ చేయడానికి తొందరపడుతున్నారంటే తప్పకు వుద్దేశం వుంది దానిలో డెమోక్రసీ అంటున్నారు ఆర్డినెన్సు రీయిస్యూ చేసేది డెమోక్రసియా? సెలక్టు కమిటిముందు వున్నది పాసు అయ్యేవరకు ఆగడము డెమొక్రసియా గౌరవ సభ్యులు తలుసుకోవాలని మనవి చేస్తున్నాను షేక్‌మియాకు గోకులాష్టమికి ఏమిసంబంధం? దీని విషయం చెప్పకుండా వారు కౌన్సిల్ రద్దువిషయం చెప్పడం ఆశ్చర్యంగా వుంది

శ్రీ బి సమ్మయ్య (పరకాల) - అధ్యక్షా, మొన్న సెషనులో యీ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు మంత్రిగారికి స్పష్టంగా యీ పార్టీ ఆపార్టీ అనకుండా అందరు సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పారు లోకల్ పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ ఒపీనియన్ తీసుకోకుండా అక్కడ వున్నటువంటి ఆఫీసర్సు వారికి యిష్టం వచ్చినట్లు రెవిన్యూ మండలాలు ఏర్పాటుచేస్తే తరువాత యిబ్బందులు వస్తాయని స్పష్టంగా చెప్పడం జరిగింది మీ అందరినుండి అభిప్రాయాలు తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు మీ అభిప్రాయాలు యివ్వండి అని ప్రభుత్వంనుండి మాకు ఒక లెటరు కూడ రాలేదు అది పోగా అక్కడ కౌన్సిల్ సెషనులో లేదని జాయింటు సెలక్టు కమిటీకి పంపించినప్పటికీ ఇప్పుడు ఆర్డినెన్సు తీసుకువచ్చి తొందరగా బిల్లు పాసుచేయాలని ప్రభుత్వానికి వుంది ఈనాడు వారు డెమొక్రసీ గురించి చెబుతున్నారు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన శాసన సభ్యులమీద వారికి విశ్వాసంలేదా? కేవలం ప్రభుత్వ అధికారులద్వారా వచ్చిన ప్రపోజల్సును తీసుకువచ్చి ఏదో చేసుకుంటామంటే ప్రభుత్వం యొక్క విధానం అర్థమవుతుంది గత ప్రభుత్వములో జరిగిన విషయం జ్ఞాపకం చేస్తున్నాను డాక్టరు చెన్నారెడ్డి గారు వున్నప్పుడు కొత్తజిల్లాలను తాలూకా కేంద్రాలుగా ఏర్పాటు చేసేటప్పుడు ప్రజాప్రతినిధులను, ఎం ఎల్ ఏ లను డిస్ట్రిక్టువైజ్ కూర్చోబెట్టి డిస్కస్‌చేసి దానిలో వున్న లోపాలను గ్రహించి నిర్ణయించడం జరిగింది? ఈనాడు నోటిపై చేసిన తరువాత అభిప్రాయాలు తీసుకుంటామంటే అంతా చేసిన తరువాత మేము చెప్పేది అరణ్యరోదనగా వుంటుంది ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఎం.ఎల్ ఏ ల నుండి ప్రపోజల్సు తీసుకున్న తరువాత చేస్తే అర్థం వుంటుందని ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు వుంటుందని మనవి చేస్తున్నాను. దీనిని వెంటనే పాసు చేయవలసిన అవసరంలేదు ప్రభుత్వం పునరాలోచన చేయాలి రెవెన్యూ మండలాలు చేసి పంచాయతీ మండలాలు చేసుకోవాలనే వుద్దేశ్యము మీకువుంది. అందుకని పబ్లిక్ రిప్రజంటేటివ్స్ వాయిస్‌కు వ్యాల్యూ యివ్వాలని దీనిని పునరాలోచన చేయాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) - అధ్యక్షా, సెలక్టుకమిటీముందు ఈసమస్యవున్నప్పటికి ఆర్డినెన్సు జారీచేసే హక్కు వారికి వుండవచ్చు కాని అది మంచి సాంప్రదాయం కాదు మండలి సిస్టం అనేది చాలా సంవత్సరాలుగా వున్న వ్యవస్థను మార్చి కొత్త పద్ధతిలో చేస్తున్నది ఫైనాన్సియల్ యింప్లికేషన్స్, అడ్మినిస్ట్రేటివ్ యింప్లికేషన్సు ఎకామొడేషను ప్రాబ్లమ్‌తోపాటు ఎక్కడ కేంద్రము పెట్టాలనే దానిగురించి లోకల్ రిప్రెంటేటివ్స్ వుంటాయి. ప్రతిపక్షంలో శాసనసభ్యులు యిటుకులో పడేపరిస్థితి వుంటుంది ప్రభుత్వము చేసింది యింతవరకు స్కీకేటు డాక్యుమెంటుగా వుంది కేబినెట్‌తో పబ్లిక్ వేసిన తరువాత

